# హాస్టల్ ముందు వర్కర్ల ఆందోళన








# తెగులు.. దిగులు



## వర్షాలతో పంటలపై తీవ్ర ప్రభావం

## దిగుబడిపై ఆందోళన చెందుతున్న రైతన్నలు

**కొల్చారం(నర్సాపూర్)**

అల్పపీడన ప్రభావంతో జిల్లాలోని పలు మండలాల్లో గురువారం రాత్రి నుంచి తేలికపాటి వర్షం కురుస్తోంది. రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. దీంతో చేతికొచ్చే దశలో పంటలు దెబ్బతింటున్నాయి. నెల రోజులుగా కురుస్తున్న వర్షాలు వరి, పత్తి పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పత్తి ప్రస్తుతం పూత, పిందె దశలో.. వరి పొట్ట దశలో ఉంది. ఈ సమయంలో వరుసగా వర్షాలు కురుస్తుండడంతో తెగుళ్లు సోకుతున్నాయి. ముందస్తుగా నాట్లు వేసిన వరి పొలాలు గింజ తొడుగుతున్న దశలో కంకులు నల్లగా మారి తాలు కనిపిస్తుందని రైతులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న వ్యవసాయ అధికారులు వర్షం నుంచి పంటను కాపాడుకునేందుకు సూచనలు చేస్తున్నప్పటికీ, ఎడతెరిపి లేని వర్షం సత్ఫలితాలు ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఈసారి దిగుబడి తగ్గడమే కాకుండా కనీసం పెట్టుబడి కూడా చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రిజర్వేషన్లు ఖరారు..

## నేతల భవితవ్యం

# తారుమారు




**మెదక్**

మండల పరిషత్తు ప్రాదేశిక, జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గాల రిజర్వేషన్లు తేలాయి. దీంతో ఎన్నికల్లో పోటీ చేయాలని ఉవ్విళ్లూరిన నేతల ఆశలపై నీళ్లు చల్లాయి. చాలా ఏళ్లుగా ప్రజలతో సంబంధాలు ఉన్న నేతలు పోటీ చేసి పదవి చేపట్టాలని భావించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారం మిగతా సామాజిక కులాల జనాభాను పరిగణనలోకి తీసుకోవడంతో వారి భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. జిల్లాలో 2019లో తొలిసారిగా జిల్లా పరిషత్తు ఆవిర్భవించింది. అప్పట్లో 20 మండలాలు ఉండగా 20 జడ్పీటీసీ స్థానాలు, 20 మండల పరిషత్తులకు ఎన్నికలు జరిగాయి. జడ్పీ ఛైర్మన్ పదవి బీసీ(మహిళ)కు రిజర్వు కాగా, ఈసారి మాత్రం జనరల్‌గా - మిగతా3లో

# పురపాలక శాఖ ఆధ్వర్యంలో
# ఘనంగా బతుకమ్మ సంబరాలు





**సంగారెడ్డి , సెప్టెంబర్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=**తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను శనివారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించే వేదికగా మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రెడ్డి, మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

# దేశ సేవలో ముందుండేది ఆర్ఎస్ఎస్

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల వేడుక సందర్భంగా
ఉపఖండ సంయోజక్ శ్రీనివాస్



**అందోలు, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** అనునిత్యం దేశ సేవలో నిమగ్నమై ఉంటూ దేశంలో ఏర్పడే ఆపత్కర, విపత్కర సమయాలలో ముందుండి సేవ చేసేది ఆర్ఎస్ఎస్ అని కన్నాన్ పల్లి గ్రామంలో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల వేడుక సందర్భంగా ఉపఖండ సంయోజక్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలోని దుర్గామాత ఆలయ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపఖండ సంయోజక శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ను కేశవరావు బలిరామ్ హెగ్డే వార్ స్థాపించి ఈ విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి ఉపఖండ పరిధిలోని బస్తీలలో ఆర్ఎస్ఎస్ ను పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. సర్సంగ్ చాలక్ ఇచ్చిన పిలుపును అందుకొని హిందూ ధర్మం కోసం, దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం ప్రతి గ్రామంలో, బస్తీలో సంగ్ ను పరిచయం చేయాలనే యోజనతో శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాలు అన్ని చోట్లా జరుగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ధర్మం కోసం దేశం కోసం అందరూ కలిసి వస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## రిజర్వేషన్లు ఖరారు.. నేతల భవితవ్యం తారుమారు..

-మొదటిపేజీ తరువాయి

ఖరారు చేశారు. మాసాయిపేట నూతన మండలంగా ఏర్పాటు కావడంతో ఈసారి ఒక జడ్పీటీసీ, ఒక ఎంపీటీసీ స్థానం పెరిగింది.

**అంచనాలు తలకిందులు...**

ఈసారి జిల్లా పరిషత్తు ఛైర్మన్ పదవిపై కొందరు అధికార పార్టీ నేతలు కన్నేశారు. వారి సొంత మండలాల్లో రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో అంచనాలు తలకిందులయ్యాయి. 2019 ఎన్నికల్లో గెలుపొందిన 20 మంది జడ్పీటీసీలలో కేవలం నలుగురికి మాత్రమే రిజర్వేషన్లు కలిసొచ్చాయి. మిగిలిన వారి ఆశలపై రిజర్వేషన్లు నీళ్లుచల్లాయి. ఎంపీపీల రిజర్వేషన్లు సైతం మారడంతో ఆ పదవిని ఆశిస్తున్న వారి జాతకాలు తారుమారయ్యాయి.

**42 శాతంతో పెరిగిన అవకాశం..**

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సామాజిక కులగణన సర్వే ద్వారా




స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించారు. దీంతో వారికి సీట్ల సంఖ్య పెరిగింది. 2019 ఎన్నికల్లో బీసీలకు ఏడు జడ్పీటీసీ స్థానాలు ఖరారు చేయగా, ఈ సారి ఆ సంఖ్య తొమ్మిదికి చేరింది. ఎంపీపీ ఎన్నికల్లో బీసీలకు ఏడు స్థానాలుంటే రెండు పెరిగి తొమ్మిదికి పెరిగాయి. ఇక ఎస్సీ, ఎస్టీల స్థానాలకు 2011 జనాభాను ప్రాతిపదికన తీసుకున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే జడ్పీటీసీ ఒకటి, ఎంపీపీ రెండు స్థానాలు పెరిగాయి.

## దసరా దీపావళికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి.

మేనేజర్ మల్లేశం



**కల్హే ర్. 28.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతి.ఊ** ప్రతి దర్శనానికి ముందు వరుసలో నా ఆర్టీసీ ఉందని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు ఈరోజు అమ్మలను కన్నా జగదాంబ బోరంచ అమ్మ వారిని సందేశం జరిగిందని బతుకమ్మ పండుగ దసరా పండగ శుభాకాంక్షలు డిపో మేనేజర్ మల్లేశం . రోజు డిపో మేనేజర్ మార్కెటింగ్ ఇంచార్జ్ పాండు కంట్రోలర్ రాములు కంట్రోలర్ స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి బోరంచ అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది అమ్మవారిని ప్రజలందరూ సుఖక్షితంగా ప్రజలందరూ సుభిక్షందసుభిక్షంద సుభిక్షితంగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగినది నారాయణఖేడ్ డిపో అభివృద్ధి చెంది లాభాల్లో బాటలు రావాలని ఉద్యోగులందరూ ఆర్థికంగా మా ఉద్యోగులందరూ సుఖంగా ఉండాలని డిపో మేనేజర్ మల్లేశం సార్ అమ్మవారిని కోరుకోవడం జరిగింది ఇంకా పెద్ద ఎత్తున డిపో అభివృద్ధి చెందాలని మన స్థానిక ఎమ్మెల్యే పట్టణంలో సంజీవరెడ్డి. కోరుకున్నారు. మార్కెటింగ్ ఇంచార్జ్.పాండు భోజి రెడ్డి. లోకేష్ రెడ్డి. దీపక్ రెడ్డి బె ల్లాపురం రమేష్ దండు సిద్ధప్ప తదితరులు పాల్గొని అమ్మవారి సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది

## అల్లి విజయసేనా రెడ్డి కి అభినందనలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 28:** మెదక్ జిల్లా పి ఆర్ టియుటి ఎస్ శాఖలో కీలక బాధ్యతలు వహిస్తున్న ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా ఉన్న విజయసేనారెడ్డికి అభినందనలు తెలిపారు. ఆదివారం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో మక్క రాజ్ పేట్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చేగుంట పట్టణానికి చెందిన అల్లి విజయసేనారెడ్డి ఏ ఎస్ ఓ గా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్లో ఉద్యోగం సాధించిన మిత్రుడు అల్లి విజయ సేనారెడ్డికి పీ ఆర్ టీయూ బాధ్యులు ఎల్ .మల్లారెడ్డి, . వెంకట్రాంరెడ్డి, సుంకరి కృష్ణ, హరిబాబు, సుభాష్ రెడ్డి , నరేందర్ , మార్గం సిద్ధరాములు, యాదవ రెడ్డి చేగుంట . మండల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, తిరుపతి రెడ్డి లు .అభినందనలు తెలిపారు.

# బతుకమ్మ సంబరాలకు

స్థలాన్ని చదును చేయిస్తున్న గ్రామ యువత



**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28,** మాతృత్వం, ప్రకృతితో మమేకమయ్యే పండగ బతుకమ్మ ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగని గ్రామ యువకులు అన్నారు. ఆదివారం వరిగుంతం గ్రామంలో యువత ఆధ్వర్యంలో డస్ట్ పోసి డోజర్ తో గుంతలను పూడ్చి చదును చేశారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఇది కేవలం పూల పండుగే కాదని జీవన సౌందర్యానికి ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అందువలన మా గ్రామ ఆడపడుచులకు బతుకమ్మ ఆడుకోవడానికి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో మా సొంత నిధులతో హనుమండ్ల గుడి ముందు ఏర్పడిన గుంతల స్థలాన్ని డస్ట్ చదును చేస్తున్నామని గ్రామ యువకులు తెలిపారు. సాజిత్ ఖాన్, శ్రీకాంత్ గౌడ్, పెద్ద ప్రభాకర్, కాపర్తి బిక్షపతి, బిక్షపతి గౌడ్, సామెల్, తదితరులు ఉన్నారు.

# హాస్టల్ ముందు వర్కర్ల ఆందోళన

సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమిస్తాం



**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వైజ్, కా టినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు ఆదివారం మెదక్ లోని హాస్టల్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా డైలీ వేజెస్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు ట్రెజరీ లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెం చాలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు.ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి, జ్యోతి, పెంటమ్మ, రజిత, కిషన్, సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ

-నిమజ్జనం సందర్భంగా బతుకమ్మ ఘాట్ వద్ద ప్రత్యేక భారీకేడ్ లను ఏర్పాటు చేసిన అధికారులు

-17 వార్డులో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేసిన మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోలు, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** జోగిపేట లో సద్దుల బతుకమ్మ పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జోగిపేటలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలాల్లో బతుకమ్మలను ఉంచి మహిళలు చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ అలరించారు. చిన్నారులు కోలాటం ఆడుతూ పాటలు పాడారు. మరికొన్ని చోట్ల డీజేలు, లైటింగ్ ఏర్పాటు చేసి పండగకు మరింత శోభను తీసుకువచ్చారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బతుకమ్మ ఘాట్ లో వద్ద ప్రత్యేక భారీకేడ్ లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసి నిమజ్జనం సాఫీగా నిర్వహించారు. కాగా 17వ వార్డులో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు గత కొన్ని సంవత్సరాలుగా తాను ఆచరణలో ఉంచిన ఓ ఆనవాయితీ 'ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు' కార్యక్రమం ఈ సంవత్సరం కూడా కొనసాగించారు. అన్ని రకాల పూలను ఉపయోగించి ప్రత్యేకంగా కనిపించే మూడు బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ పట్టణంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాను మొదలుపెట్టిన ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల కార్యక్రమం ఎప్పటిలాగే ఈసారి కూడా కొనసాగించాలనే ఉద్దేశంతో అందరి సమక్షంలో అన్ని రకాల పూలతో ప్రత్యేక ఆకర్షణలో పేర్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశానని తెలిపారు. జోగిపేట లో ఆనందోత్సవాల మధ్య జరిగిన సద్దుల బతుకమ్మ పండగ సంబరాన్ని చూడడానికి చుట్టుపక్క గ్రామాల ప్రజలు తరలిరావడంతో పట్టణం కిక్కిరిసిపోయింది.

## కుళ్లిన స్థితిలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతుదేహం లభ్యం..

ఎస్సై మధుసూదన్ రెడ్డి...



**కల్హే ర్. 28.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పీస్ పరిధిలో నాగధర్ గ్రామ శివారు లో మొదలకుంట తండా దగ్గర పాత బ్రిడ్జి కింద వాటర్ లో మృతదేహం ఉన్నది, వయసు నడి ఈడి వయసు గల 40 ఇయర్స్ మధ్యలో ఉంటుంది,4 లేక 5 రోజుల క్రితం వాటర్ లో పడినట్టు ఉంది, ఎక్కడి నుంచో కొట్టుకొని వచ్చి వంతెన కింద కట్టేలకు తట్టుకున్నది, కుళ్లిపోయిన స్థితిలో ఉన్నది, మొఖము కనపడకుండా ఉబ్బి ఉంది, బట్టలు లేకుండా కుళ్లిపోయిన స్తితి లో ఉంది,ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయి ఉంటే లేదా ఎవరైన గుర్తు పడితే కింది నంబర్స్ కి సంప్రదించగలరు . సీపీ కల్హే ర్ -871265676కంగ్టి.- 8712656734 కల్హే ర్ పీస్. - 8712661858

## మహా చండీ దేవీ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

-పూజలో పాల్గొన్న శేరి బాపురెడ్డి కుటుంబ సభ్యులు



**అందోలు, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కన్సాన్ పల్లి దుర్గామాత ఆలయంలో కొలువైన అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా శేరి బాపురెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దంపతులు ఆనంద్ పూజారి ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం జరిపించారు. అమ్మవారికి శ్రీకాంత్ రెడ్డి దంపతులు తెచ్చిన చీరను అలంకరించారు. పూజానంతరం భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించి, తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, వినోద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అట్ల బతుకమ్మ వేడుకలు



**అల్లాదుర్గం సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమైన బతుకమ్మ పండుగ సంబరాలు మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ పురస్కరించుకొని ప్రతి ఇంటింటి నుండి బతుకమ్మలను రంగురంగుల పూలతో అలంకరించి గ్రామంలోని వివిధ కూడలిలో , ఆలయాల వద్ద బతుకమ్మలను ఒకచోట పేర్చి సాంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంతోషంగా పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రసిద్ధ పురాతన వెంకటేశ్వరాలయంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మమత బ్రహ్మం, మాజీ ఎంపీపీ ఇందిరా నారాయణ తదితరులు పాల్గొన్నారు.